దేశగతిని మార్చే వజ్రాయుధం ఓటు

■ కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, మార్చి 22 : దేశ గతిని మార్చే వజ్రాయుధం ఓటు అని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధూశర్మ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తక్కువ శాతం ఓటింగ్ నమోదైన కామారెడ్డి పట్టణంలోని వడ్డెర కాలనీలో ఉన్న 214వ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్లు వంద శాతం ఓటు వేసేలా చూడాలని బూత్‌స్థాయి అధికారులకు సూచించారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తెరిగి మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో 50-51 శాతం మేర ఓటింగ్ నమోదైన ప్రాంతాలు ఐదు వేలు ఉన్నట్లు భారత ఎన్నికల సంఘం తెలిపిందని అన్నారు. అందులో కామారెడ్డి పట్టణంలోని 214 వడ్డెర కాలనీ, 255 శ్రీరామ్‌నగర్ కాలనీలు ఉన్నాయని చెప్పారు. ఇందుకుగల కారణాలను విశ్లేషించి ఓటింగ్ శాతం పెరిగేందుకు స్వీప్ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వడ్డెర కాలనీ వాసులతో ముచ్చటించాగా స్థానికంగా ఉన్న వారందరూ ఓటు వేస్తున్నారని, కిరాయిదారులు, వలసదారుల ఓటింగ్ రోజు రాకపోవడంతో పోలింగ్ శాతం తగ్గి ఉండవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగనాథరావు, స్వీప్ నోడల్ అధికారి వెంకటేశ్, బూత్ స్థాయి అధికారిణి సుజాత, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, మార్చి 22 : జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశం కోసం విద్యార్థులకు ఈ నెల 31వ తేదీ ఆదివారం పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేసింది. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం బాంబే క్లాత్ హౌస్ వారు నిర్వహిస్తున్న ఉచిత కంటి ఆపరేషన్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు బొడ్డు శంకర్, అశోక్‌రావు, ప్రతాప్‌గౌడ్, లాల్ వరిందాని, ఎస్ఎన్.చారి, పాఠశాల ప్రిన్సిపాల్ నాగభూషణం, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

కామారెడ్డి, మార్చి 22 : జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8978847884 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రేపు భాషా పండితుల జిల్లాస్థాయి సమావేశం

కామారెడ్డి, మార్చి 22 : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని వశిష్ట డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భాషా పండితులు హాజరు కావాలని తెలిపారు.

ఎల్లారెడ్డికి తరలిన బీఆర్ఎస్ నాయకులు

సదాశివనగర్, మార్చి 22: ఎల్లారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌ను గెలిపించేందుకు మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తామని వారు తెలిపారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

బొమ్మన్‌దేవ్‌పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న సూపర్‌వైజర్ వాణి

నస్రుల్లాబాద్, మార్చి 22 : మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణాపక్షం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట వివరాలను అధికారులు సేకరించాలి

కామారెడ్డి, మార్చి 22 : ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంట వివరాలు అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి సేకరించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట నష్టం జరిగితే ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పినట్లు ప్రతి రైతుకూ పరిహారం చెల్లించాలని అన్నారు. చెల్లించకపోతే ఉద్యమం పునరావృతం తప్పదని అన్నారు.

ఎలక్ట్రిసిటీ అధికారులు పంట పొలాల్లో పడిపోయిన స్తంభాలు, ఇతర నష్టాలకు రైతుల నుంచి డబ్బులు తీసుకోకుండా పునరుద్ధరణ పనులు చేయాలని సూచించారు. పంట నష్ట పరిహారం, రైతుల ఎంపిక విషయంలో ఏ ఒక్క రైతును విస్మరించినా ఊరుకునేది లేదన్నారు. ఇతర నష్టాలకు రైతుల నుంచి డబ్బులు తీసుకోకుండా త్వరగా పునరుద్ధరణ పనులు చేయాలన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

బాన్సువాడ రూరల్, మార్చి 22 : పన్ను బకాయిలు చెల్లించి గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని బోర్లం గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ అన్నారు. శుక్రవారం గ్రామంలో పన్నుల వసూలుకు పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఇంటి పన్ను వసూలు చేసి రశీదులను అందజేశారు. గ్రామంలో వందశాతం పన్ను వసూలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గురునాథ్, పండరి, జూనియర్ అసిస్టెంట్ అశోక్, కారోబార్ జాఫర్ పాల్గొన్నారు.

గొట్టిముక్కులలో వైద్య శిబిరం

దోమకొండ, మార్చి 22 : మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎంఎంయూ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజ్‌గౌడ్, సెక్రటరీ రఘుకుమార్, పున్న లక్ష్మణ్, డివిజన్ మెంబర్ వినోద్ కుమార్, డివిజన్ డైరెక్టర్ బుర్రి రవి, మండల రెడ్ క్రాస్ చైర్మన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు బోనాలు

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

భిక్కనూరు, మార్చి 22 : భిక్కనూరు మండలం సిద్ధరామేశ్వరనగర్‌లో గ్రామ దేవతలు ముత్యాలమ్మ, నల్ల పోచమ్మకు గ్రామస్తులు శుక్రవారం బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ బోనాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, బోయిని ప్రసాద్, నర్సింగ్‌రావు, భూమలింగం, ఎంపీటీసీ మీనా దుర్గాబాబు, మాజీ ఉప సర్పంచ్ లత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

రాజంపేట్, మార్చి 22 : మద్య తాగి వాహనం నడిపిన ఒకరికి కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ప్రతాప్ రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై సంపత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన కాటిపాపల నర్సింహులుకు రెండు రోజుల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యంతాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

పిట్లం, మార్చి 22: మండలకేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ విశాలాక్షి దివ్యాంగ విద్యార్థులతో వ్యాయామం చేయించారు. ఐఈఆర్టీలు కమల్‌కిషోర్, గంగాధర్ పాల్గొన్నారు.

మండలాధ్యక్షుల నియామకం

నిజాంసాగర్/ రామారెడ్డి, మార్చి 22: జుక్కల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలతో పాటు రామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. పార్టీ నిజాంసాగర్ మండల అధ్యక్షుడిగా ఏలె మల్లి కార్జున్, మహ్మద్‌నగర్‌కు రవీందర్‌రెడ్డి, పిట్లంకు సీహెచ్. హన్మాండ్లు, పెద్దకొడప్‌గల్‌కు మహేందర్‌రెడ్డి, జుక్కల్‌కు మైపతి సంజయ్ కుమార్, బిచ్కుందకు దర్పల్ గంగాధర్, మద్నూర్‌కు ధరాస్‌వార్ సాయిలు, డొంగ్లీకి బస్వరాజ్ పటేల్ తోపాటు రామారెడ్డి మండల అధ్యక్షుడిగా గొల్లపల్లి లక్ష్మాగౌడ్‌ను నియమించారు.

బీబీపేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

పోలింగ్ శాతం పెంచాలి

బీబీపేట్/దోమకొండ, మార్చి 22 : మండల కేంద్రంలోని 77వ పోలింగ్ కేంద్రం వద్ద బీఎల్‌వోలు, అధికారులు, సిబ్బందికి తహసీల్దార్ సత్యనారాయణ, అజయ్‌కుమార్, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ పోలింగ్ శాతం పెంచాలని శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం బీబీపేట్‌లో ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో బీల్‌వోలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండలోని 103వ పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ సంజీవ్‌రావు శుక్రవారం పరిశీలించారు.ఎస్‌హెచ్‌జీ, బీఎల్‌వోలు, సిబ్బందికి ఓటింగ్ శాతం పెంచాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలో అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సంజీవ్‌రావు

నీటి సరఫరాకు అంతరాయం

బాన్సువాడ టౌన్, మార్చి 22 : జుక్కల్ సెగ్మెంట్ పరిధిలోని మిషన్ భగీరథ సింగూరు 145 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మరమ్మతులు చేపడుతున్నారు. దీంతో మూడు రోజులపాటు జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల పరిధిలో గ్రామాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to Ashagonolla Venka Goud S/o Ashagonolla Poshagoud, Age 37 Yrs, Occ:Business, R/o H.No.3-15, Hanmajipet (V) Banswada (M) Kamareddy (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Place (Dismantled house) bearing GP No.3-66/4A admeasuring Eastern side 31'-0" fts, Western side 31'-0" fts, Northern side 56'-0" fts, Southern side 56'- 0"fts **total 1736 Sq.fts equal to 192.88 Sq. Yds or say 161.27 Sq.Mtrs** situated at Hanmajipet Village of Banswada Mandal, Kamareddy District, within the limits Gram Panchayat Hanmajipet, under the jurisdiction of Regn.Sub Dist Banswada and Dist. Regn. Nizamabad (Subject matter to the Regd.Gift (Settlement) Deed Doct No.686/2024 Dtd.27.02.2024 SRO Banswada)

Bounded as below:East : G.P.Road
West : Open land of B.Ganga Sailu
North : House of P.Sailu
South : Tin Shed of B.Sailu

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad. Cell: 9848094409

'నవోదయ'లో పోలీసు పహరా

నిజాంసాగర్, మార్చి 22: నిజాంసాగర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థుల మధ్య గురువారం రాత్రి ఘర్షణ జరిగి ఒకరికి గాయాలైన విషయం తెలిసిందే. దీంతో నవోదయ పాఠశాలలో రూరల్ ఎస్సై సత్యనారాయణ, ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు క్యాంపస్‌లో పహరా ఏర్పాటు చేయడంతో విద్యార్థులు భయం భయంగా గడుపుతున్నారు. ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని, పరిస్థితులను చక్కదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నిజాంసాగర్, మార్చి22: జుక్కల్ మండలంలోని మైబాపూర్‌లో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. మస్టర్ ప్రకారం కూలీల హాజరు తీసుకున్నారు. కొలతల ప్రకారంగా పనులు చేయాలని కూలీలకు సూచించారు. పనులు జరిగే ప్రదేశంలోనే కూలీల హాజరు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి..

నిజాంసాగర్‌లోని నర్సరీని ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ భిక్షపతి శుక్రవారం పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. వారివెంట పంచాయతీ కార్యదర్శి నీరజ, కారోబార్ సాయిలు తదితరులు ఉన్నారు.

ఉచిత నేత్రవైద్య శిబిరం

పిట్లం, మార్చి 22: పిట్లం ప్రభుత్వ దవాఖాన ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పిట్లం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నేత్ర వైద్య నిపుణుడు భాస్కర్‌రెడ్డి 76 మందిని పరీక్షించారు. ఎనిమిది మందికి మోతిబిందు ఉన్నట్లు నిర్ధారించి వారిని ఆపరేషన్ నిమిత్తం బోధన్ లయన్స్ కంటి దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, సభ్యులు కాశీరెడ్డి, బాలు, వైద్యాధికారులు శివకుమార్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Bogudameeda Sailu** S/o Bogudameeda Kamaiah, Aged 52 Yrs, Occ:Business, R/o H.No.15-114, Bichkunda Village and Mandal, Kamareddy (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing Tin Shed Roofed House along with Open Place bearing G.P.No.1-1/E Assessment No.195 admeasuring 605 Sq.yds out of which Tin shed Roofed Plinth area 20'X10'=200 Sq.fts situated at Bichkunda Village and Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Bichkunda under the under the jurisdiction of Regn.Sub Dist Bhichkunda and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Sale No.282/2018 Dtd.22.01.2018 SRO Bhichkunda].

Bounded by : East : Panta Kaluva, West : Gopanpally Road, **North** : Panta Kaluva, **South**: Banswada Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad. Cell: 9848094409

వంతెన నిర్మాణానికి కృషి

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

పెద్దకొడప్‌గల్, మార్చి 22: విఠల్‌వాడి - విఠల్‌వాడి తండా గ్రామాల మధ్య ఉన్న పురాతన వంతెనను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంతెన శిథిలావస్థకు చేరుకున్నదని అన్నారు. అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయించి త్వరలో కొత్త వంతెనను నిర్మిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక..

మద్నూర్/పెద్దకొడప్‌గల్, మార్చి 22: మద్నూర్ మండలంలోని సుల్తాన్‌పేట్, పెద్ద శక్కర్గ గ్రామంతోపాటు పెద్దకొడప్‌గల్ మండలంలోని విఠల్ వాడి, విఠల్ వాడి తండా, పోచారం తండా, శివాపూర్, బూర్గుపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

వంతెనను పరిశీలిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

అర్హులందరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

బిచ్కుంద, మార్చి 22: అర్హులందరూ ఓటు కోసం నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజుల్లా గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించి, ఓటు ఆవశ్యకతను వివరించారు. ఇంటింటికీ వెళ్లి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని బీఎల్వోలను ఆదేశించారు. చనిపోయిన వారి వివరాలు జాబితా నుంచి తొలగించాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నదని, పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎల్పీవో నాగరాజ్, తహసీల్దార్ సురేశ్, ఆర్ఐ రవీంద్రనాథ్, ఇన్‌చార్జి ఎంపీడీవో గోపాల్, మిషన్ భగీరథ అధికారి రాచప్ప తదితరులు పాల్గొన్నారు.

రాజుల్లాలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి

ఓటు హక్కును వినియోగించుకోవాలి..

మద్నూర్, మార్చి 22: ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ముజీబ్ అన్నారు. మండలకేంద్రంలో 'ఎన్నికల పర్వం - దేశానికి గర్వం' పేరిట పోలింగ్ కేంద్రం వరకు ఓటరు చైతన్య యాత్రను శుక్రవారం నిర్వహించారు. ఓటు భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ భరత్, సీనియర్ అసిస్టెంట్ విజయ్, గిర్దావార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తున్న

నలుగురి అరెస్టు

పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

సదాశివనగర్, మార్చి 22: మత్తుపదార్థాలు విక్రయిస్తున్న వ్యక్తులతోపాటు కొనుగోలు చేస్తున్న వారిని సదాశివనగర్ సీఐ సంతోష్‌గౌడ్, ఎస్సై రాజు తమ సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టుకున్నారు. వారు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పద్మాజివాడి ఎక్స్ రోడ్డు వద్ద నిఘా ఏర్పాటుచేశారు. కారులో ఉన్న ఇద్దరు అక్కడికి రెండు బైకులపై వచ్చిన మరో ఇద్దరికి ఆల్ప్రాజోలంను విక్రయిస్తుండగా పట్టుకున్నారు. కారులోని వ్యక్తులను విచారించగా.. రాజస్థాన్‌కు చెందిన భవానీసింగ్, ముఖేష్‌సింగ్ వద్ద తక్కువ ధరకు ఆల్ప్రాజోలం కొనుగోలు చేసి ఇక్కడ కల్లు తయారీకి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారన్నారు. చేపూరి ప్రశాంత్ గౌడ్ (ఘన్‌పుర్), పప్పుగారి రాజు (సీతారాంనగర్), బండమిది బాలాగౌడ్ (పద్మాజివాడి ఎక్స్ రోడ్డు), ఎండీ వాజీ (కల్వరాల్)పై కేసు నమోదు చేసి రెండు కార్లు, రెండు బైకులు, ఐదు సెల్‌ఫోన్లు, రూ.ఐదు లక్షల విలువ చేసే అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. తనిఖీల్లో సీసీఎస్ సీఐ శ్రీనివాస్, సదాశివనగర్ సీఐ సంతోష్ గౌడ్, బి. సంతోష్ కుమార్, టాస్క్ పోర్సు సీఐ తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు. మత్తుపదార్థాలు పట్టుకున్న సిబ్బందిని ఎస్పీ సింధూశర్మ అభినందించారని డీఎస్పీ తెలిపారు.

నిఫ్ట్ ఎంట్రెన్స్‌లో ఎల్లారెడ్డి విద్యార్థిని ప్రతిభ

రామారెడ్డి, మార్చి 22: నిఫ్ట్-2024 ఎంట్రెన్స్‌లో ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ముత్యాల వైష్ణవి ప్రతిభ చూపింది. ఆలిండియాలో 4,710 సీట్లకు గాను ఆమె అర్హత సాధించింది. ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో మొత్తం 58వేల మంది విద్యార్థులు పోటీ పడ్డారని ఆమె తల్లిదండ్రులు రామేశ్వర్‌రావు- లక్ష్మి దంపతులు శుక్రవారం తెలిపారు.

గ్రామాల్లో ప్రపంచ జల దినోత్సవం

రామారెడ్డి, మార్చి 22: రామారెడ్డి, గోకుల్‌తండా, ఇసన్నపల్లి, రెడ్డిపేట్ తదితర గ్రామాల్లో ప్ర పంచ జల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. నీటిని వృథా చేయొద్దని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. గోకుత్‌తండా గ్రామ కా ర్యదర్శి స్రవంతి, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, రాజేశ్వరి, అనసూయ, మంగమ్మ, శోభ, సుజాత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని కలిసిన నాయకులు

ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌తో జుక్కల్, బిచ్కుంద బీఆర్ఎస్ నాయకులు

నిజాంసాగర్, మార్చి 22: బీఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను జుక్కల్, బిచ్కుంద మండలాల బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఆయన విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. నాయకులు నాల్చార్ శ్రీనివాస్, సుంకిర వెంకన్న, పాకలి శ్రీనివాస్ అరవింద్ తదితరులు ఉన్నారు. అనిల్‌కుమార్ విజయం కోసం తామం తా కష్టపడి పనిచేస్తామని తెలిపారు.

యూనిఫామ్‌లు పంపిణీ

బిచ్కుంద, మార్చి 22: మండలంలోని చిన్నదేవాడ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సిద్ధిరామేశ్వర డ్రెసెస్ యజమాని శ్రీరామ్‌వార్ దేవి పాఠశాలలో యూనిఫామ్‌లేని 30 మంది పేద విద్యార్థులకు తనవంతు సాయంగా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా దాతకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్ ఎం వేద్‌భూషణ్, టీచర్లు నాగ్‌నాథ్, శ్రీనివాస్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ధర్మ మార్గాన్ని ఎంచుకోవాలి

పిట్లం, మార్చి 22: ప్రతిఒక్కరూ ధర్మ మార్గాన్ని ఎంచుకోవాలని మాధవానంద సరస్వతి సూచించారు. పిట్లంలోని కాళికాదేవి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామీజీకి మంగళహారతులతో స్వాగతం పలికారు. విగ్రహ ప్రాణప్రతిష్ఠ అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన చేయించారు. ఇతరులకు సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జుక్కల్ పీఠాధిపతి గోపాల్‌శాస్త్రి మహరాజ్, వేదపండితులు శేఖర్‌జోషి, శ్రీనివాస్ జోషి, గంగారాం జోషి, ఆలయ కమిటీ సభ్యులు వడ్ల దత్తు, వడ్ల రామకృష్ణ, వడ్ల రమేశ్, వడ్ల సత్యం, లక్ష్మణ్, భూమయ్య, ముత్యం, రమేశ్, నర్సింహులు, దత్తు పాల్గొన్నారు.

పూజ చేస్తున్న మాధవానంద సరస్వతి

దరఖాస్తుల ఆహ్వానం

రామారెడ్డి, మార్చి 22: లింగంపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాల(బాలుర)లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాములు శుక్రవారం ఒక